# ప్రకటన గ్రంథము 15వ అధ్యాయము

**ఏడు తెగుళ్ళు చేత పట్టుకొనియున్న ఏడుగురు దూతలు దర్శనము**

మరియు ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన పరలోక మందు చూచితిని. అదేమనగా, ఏడు తెగుళ్ల చేత పట్టుకొనియున్న ఏడుగురు దూతలు. ఇవే కడవరి తెగుళ్లు వీటితో దేవుని కోపము సమాప్తమాయెను. 2 మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరు గల సంఖ్యకును లోబడక వాటిని జయించిన వారు దేవుని వీణెలుగలవారై, ఆ స్ఫటికపు సముద్రము నొద్ద నిలిచియుండుట చూచితిని. 3 వారు– ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి ప్రభువా, నీవు మాత్రము పవిత్రుడవు నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమ పరచనివాడెవడు? 4 నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేసెదరని చెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు, పాడుచున్నారు.

5 అటు తరువాత నేను చూడగా, సాక్ష్యపు గుడార సంబంధమైన ఆలయము పరలోక మందు తెరవబడెను. 6 ఏడు తెగుళ్ల చేత పట్టుకొనియున్న ఆ ఏడుగురు దూతలు, నిర్మలమును ప్రకాశమానమునైన రాతిని ధరించుకొని, రొమ్ముల మీద బంగారు దట్టీలు కట్టుకొనిన వారై ఆ ఆలయములో నుండావెలుపలికి వచ్చిరి. 7 అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న ఏడు బంగారు పాత్రలను ఆ ఏడుగురు దూతలకిచ్చెను. 8 అంతట దేవుని మహిమనుండియు ఆయన శక్తినుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున ఆ ఏడుగురు దూతలు యొద్ద ఉన్న ఏడు తెగుళ్లు సమాప్తియగు వరకు ఆలయమందు ఎవడును ప్రవేశింపజాలక పోయెను.